విశాలాంధ్ర
శ్రీ పొట్టిశ్రీరాములు
నెల్లూరు జిల్లా
గురువారం 5 సెప్టెంబరు, 2024. 4 పేజీలు



గురువులు విద్యార్థుల కళ్లల్లో వెలుగులు కావాలి

- నేడు జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం

విశాలాంధ్ర – కొండాపురం :: నేడు మాజీ రాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి. జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం. ఈ సందర్భంగా ఉపాధ్యాయ వృత్తి గురించి సీనియర్ ఉపాధ్యాయులు చల్లా చంద్రశేఖర్ రెడ్డి ఇలా తెలిపారు. నేటి బాలలను రేపటి ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్ది వృత్తి ఉపాధ్యాయ వృత్తి. సమాజంలో ఎన్ని వృత్తులున్నా అన్ని వృత్తుల్లో కల్లా ఒక మెట్టు ఉన్నతంగా నిలిచేది బోధనా వృత్తి. విద్యార్థులకు, సమాజానికి ఒక చక్కని ఆకృతిని ఇచ్చే నిపుణత ఉపాధ్యాయులకు ఉంటుంది. ఈ వృత్తి లోకి రావడం అదృష్టం. తమ కృషి ఫలించి విద్యార్థులు గొప్పగా ఎదిగి నిలవడం ఏ ఉపాధ్యాయుడికైనా సంతోషమే. విద్యార్థి సమున్నత అభివృద్ధి లక్ష్యంగా పనిచేసే వారికి సమాజ ప్రశంసలు ఎప్పుడూ ఉంటాయి. మంచి ఉపాధ్యాయుడు విద్యార్థులకు పాఠాలేకాక జీవితానికి అవసరమైన పాఠాలూ తెలియజెప్పాలి. గురువు విద్యార్థుల కళ్లలో వెలుగై శిష్యుడు రూపంలో బతకాలి. అప్పుడే గురుశిష్యుల బంధం జీవితాంతం కొనసాగుతుంది.

ఒక్కరి నేత్రదానం ఇద్దరి జీవితాలకు వెలుగు

నేత్రదానంపై అవగాహన అవసరం: కలెక్టర్

విశాలాంధ్ర-నెల్లూరు టౌన్: ఒక్కరి నేత్రదానం ఇద్దరి జీవితాలకు వెలుగునిస్తుందని, ప్రతిఒక్కరూ నేత్రదానంపై అవగాహన కలిగి అంధత్వ నివారణకు తమవంతు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ఒ.ఆనంద్ పిలుపు నిచ్చారు. బుధవారం ఉదయం కలెక్టర్ వారి ఛాంబర్‌లో జిల్లా అంధత్వ నివారణ సంస్థ ఆధ్వర్యంలో రూపొందించిన జాతీయ నేత్రదాన పక్షోత్సవాల వాల్‌పోస్టర్లను కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సమాజంలో ఎంతోమంది కంటి చూపునకు దూరమై అంధకారంలో జీవిస్తున్నారని, వారికి చూపును ప్రసాదించేందుకు ప్రతిఒక్కరూ నేత్రదానం ఆవశ్యకతను తెలుసుకోవాలన్నారు. ప్రతి సంవత్సరం మనదేశంలో సుమారు ఒక కోటి మంది మరణిస్తున్నారని, వీరిలో 2శాతం మంది నేత్రాలను దానం చేసినచో అంధత్వాన్ని నివారించవచ్చుని, ప్రతి ఒక్కరూ నేత్రదానంపై విస్తృతంగా అవగాహన కల్పించాలని కలెక్టర్ సూచించారు. ఈనెల 8వ తేదీ వరకు జాతీయ నేత్రదాన పక్షోత్సవాలు నిర్వహిస్తున్నట్లు జిల్లా అంధత్వ నివారణ అధికారి డాక్టర్ శార్వాణి తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఎంఅండ్ హెచ్వో పెంచలయ్య, డిసిహెచ్ ఎస్ రమేష్ నాథ్, బి. శ్రీనివాసరావు, గురవయ్య తదితరులు పాల్గొన్నారు.

నిత్యావసర ధరలు తగ్గించి ప్రజా పంపిణి వ్యవస్థ పటిష్ట పరచాలి

విశాలాంధ్ర -కావలి: కావలి నిత్యావసర వస్తువుల ధరలు పెట్రోల్ డిజిల్ వంట గ్యాస్ ధరలు తగ్గించాలని కేంద్ర ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేఖంగా సిపిఐ జాతీయ సమితి పిలుపుతో భాగాంగ కావలి బ్రిడ్జి సెంటర్ ల్లో కావలి సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం దర్నా జరిగింది దర్నాలో సిపిఐ జిల్లా కార్యదర్శి దామా అంకయ్య మాట్లాడుతూ ..నిత్యం నిత్యావసర వస్తువుల ధరలు చుక్కలనంటుతున్నాయని నిత్యావసర వస్తువులతోపాటు కూరగాయల ధరలు కూడ అకాశాన్ని తాకుతున్నాయని పేద సామాన్య మధ్యతరగతి ప్రజలు ఏం కొనేట్టు ఏం తినేట్టు లేదని పెట్రోల్ డిజిల్ వంట గ్యాస్ ధరలను కేంద్రంలోని మోడి ప్రభుత్వం ఇబ్బడిముబ్బడిగా పెంచిందని పేదల ఆదాయం పెరగకుండా ధరలు విపరీతంగా పెరగడంతో ప్రజా జీవనం అస్తవ్యస్థంగా మారుతోందని అదిక ధరలను తగ్గింపు హామీలు ఎన్నికల ప్రచారానికే పరిమితమయ్యాయి ప్రజా పంపిని వ్యవస్థ ద్వారా 14 రకాల నిత్యావసర వస్తువులను ఇవ్వాల్సిన ప్రభుత్వాలు నాసిరకం బియ్యం పంపిణితో సరిపెట్టేస్తున్నారు కేంద్రంలో అదికారంలో ఉన్న మోదీ సర్కార్ కార్పొరేట్ గుత్త పెట్టు బడిదారుల అడుగులకు మడుగులొత్తుతూ పాలన సాగిస్తోందే తప్ప ప్రజా జీవన ప్రమాణాల పెరుగుదలకు ఏ మాత్రం ప్రయత్నించటం లేదు కొత్త రేషన్ కార్డుల మంజురుకు జనాభా లెక్కలతో ముడిపెడుతు రేషన్ కార్డులు కుదించే యోచనలో ప్రభుత్వాలున్నాయని పేదరిక నిర్మూలనతోపాటు ప్రజలకు పౌష్టికాహారం అందించే బాధ్యత నుండి ప్రభుత్వాలు తప్పుకునేందుకు చూస్తున్నాయి 2011 జనాభా ప్రాతిపదికన దేశవ్యాప్తంగా 80.48 కోట్లు రేషన్ కార్డులుండగా మన రాష్ట్రంలో అంత్యోదయ కార్డులతో కలిపి 89.25 లక్షల రేషన్ కార్డులు ఉన్నాయి 2024 దేశంలో రేషన్ కార్డుల కోసం దరఖాస్తు చేసుకొని ఎదురుచూస్తున్న వారు 13 కోట్లకుపైగా ఉన్నారు. కేంద్రంలో అధికారం చేపట్టిన 100 రోజుల్లో ధరల భారాలు తగ్గిస్తామంటు 2014 ఎన్నికలకు ముందు నరేంద్ర మోడీ ఇచ్చిన హామీలు 10 ఏళ్ళు దాటిప్పటికి అమలుకు నోచుకోలేదు ధరల స్ధిరీకరణ నిధి రైతుల పంటలకు గిట్టుబాటు వంటి హామిలు ఏ ఒక్కటీ నేరవేర్చలేదు జన జీవనాన్ని అస్తవ్యస్తం చేస్తున్న అదిక ధరలను అరికట్టి పెరిగిన ధరలను తగ్గించాలని ధరల స్ధిరికరణకు బడ్జెట్ లో గలతగు నిధులు కేటాయించి సక్రమంగా వినియోగించాలని అర్హులైన వారందరికి రేషన్ కార్డులు ఇవ్వాలి ప్రజా పంపిణి వ్యవస్థను పటిష్టపరచి కేరళ తరహాలో నిత్యావసర వస్తువులను సబ్సిడీ రేట్లకే చౌకడిపోల ద్వారాఅందించాలి పెట్రోల్ డిజిల్ ధరలు తగ్గించాలని రేషన్ కార్డుదారులకు ఈకేవైసి ప్రక్రియ సులభతరం చేసి సరైనా ఏర్పాటు చేయాలని కోరారు ఈ కార్యక్రమనికి సిపిఐ సీనియర్ నాయకులు బలిజేపల్లి వేంకటేశ్వర్లు దమ్ము దర్గాబాబు పి బోసు కె నరసింహారావు పాల్గొన్నారు.

బాధ్యతలు స్వీకరించిన సబ్ కలెక్టర్

విశాలాంధ్ర-కందుకూరు రూరల్: 2022 బ్యాచ్ ఐఏఎస్ అధికారి తిరుమణిశ్రీ పూజ నెల్లూరు జిల్లా, కందుకూరు సబ్ కలెక్టర్ గా బుధవారం బాధ్యతలు స్వీకరించారు.

నేత్రదానంతో మళ్లీ జీవించవచ్చు

జిల్లా అంధత్వ నివారణ సంస్థ ప్రోగ్రాం మేనేజర్ డాక్టర్ ఎం. శార్వాణి

విశాలాంధ్ర-నెల్లూరు టౌన్: నేత్రదానం చేసి మళ్లీ జీవించొచ్చని జిల్లా అంధత్వ నివారణ సంస్థ ప్రోగ్రాం మేనేజర్ ఎం. శార్వాణి అన్నారు. 39వ జాతీయ నేత్రదాన పక్షోత్సవాలను పురస్కరించుకొని బుధవారం, జిల్లా అంధత్వ నివారణ సంస్థ మరియు కమ్యూనిటీ పారా మెడిక్స్ అండ్ ప్రైమరీ హెల్త్ కేర్ ప్రొవైడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సంయుక్త ఆధ్వర్యంలో

నేత్ర దానంతో అంధుల జీవితాల్లో వెలుగు

విశాలాంధ్ర-కందుకూరు రూరల్: 39వ జాతీయ నేత్రదాన పక్షోత్సవాల్లో భాగంగా కందుకూరు ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ నందు నేత్రదాన పక్షోత్సవాల సదస్సు ను మెడికల్ సూపరిండెంట్ డాక్టర్ శకుంతల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రభుత్వ కంటి డాక్టర్ సౌమ్య ప్రవంతి మాట్లాడుతూ మరణించిన వారి నేత్రాలతో అంధులకు చూపు తెప్పించవచ్చని, దీని కోసం స్వచ్ఛంద సేవా సంస్థలు విరివిగా కృషి చేస్తున్నాయన్నారు. ప్రపంచంలో వున్న అంధుల్లో భారతదేశంలో నాలుగవ వంతు ఉండడం అనేది ఆందోళన కలిగించే విషయాన్ని, దీన్ని ప్రజలు లో అవగాహన కల్పించి మరణానంతరం నేతదానం చేయడం అందులకు చూపు కల్పించడం మనందరి బాధ్యతగా భావించాలిని తెలియజేశారు. ఈ అవగాహన సదస్సు అనంతరం 30 మంది నేత్రదానానికి అంగీకార పత్రాలు ప్రభుత్వ కంటి డాక్టర్ సౌమ్య ప్రవంతి కి అందించడం జరిగింది. ఈ సదస్సులో ఏరియా హాస్పిటల్ మాజీ సూపరిండెంట్ డాక్టర్ ఇంద్రాణి, డాక్టర్ వెంకటరెడ్డి, డాక్టర్ కళ్యాణ్, ఇతర వైద్య సిబ్బంది, ఆశా వర్కర్లు, తదితరులు పాల్గొన్నారు.

మట్టి గణపతులను పూజించండి పర్యావరణాన్ని కాపాడండి: సిఈఓ

విశాలాంధ్ర బ్యూరో-నెల్లూరు : మట్టి గణపతులను పూజించి పర్యావరణాన్ని కాపాడాలని అదాని కృష్ణపట్నం పోర్టు సీఈవో జిజె రావు పేర్కొన్నారు. వినాయక చవితి సందర్భంగా ప్రతి ఒక్కరూ మట్టి గణపతులను పూజించి పర్యావరణాన్ని కాపాడాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. పోర్టులో బుధవారం 1500 మట్టి గణపతి విగ్రహాలులను ఉద్యోగులు కార్మికులకు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వినాయక చవితి వేడుకల్లో పర్యావరణానికి హాని కలగకుండా వేడుకలను నిర్వహించుకోవాలని ఉద్యోగులను కోరారు. అందులో భాగంగానే ఆదాని కృష్ణపట్నం పోర్టు ఈ హెచ్ ఎస్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేయడం జరిగిందని ఆయన తెలిపారు. అలాగే ప్రతి ఒక్కరు మట్టి వినాయకుని పూజించి పర్యావరణ పరిరక్షణకు కృషి చేసే విధంగా అవగాహన కల్పించాలని కోరారు. పిఓపివినాయక విగ్రహాలను నీటిలో నిమజ్జనం చేయడం వలన నీరు కలుషితం అవుతుందని అలా కాకుండా మట్టి విగ్రహాలను పూజించడం వలన ఎటువంటి హాని ఉండదని తెలిపారు. ఈ కార్యక్రమంలో సి ఓ ఓ రాజన్ బాబు, ఈ హెచ్ ఎస్ వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ జ్యోతి, జి వేణుగోపాల్,గణేష్ శర్మ, వేణుగోపాల్రెడ్డి, మృత్యుంజయ రామ్, ఈహెచ్ఎస్ టీం వివిధ విభాగాల హెచ్వోడీలు పోర్టు ఉద్యోగులు కార్మికులు పాల్గొన్నారు.

నేత్రదానంతో మళ్లీ జీవించవచ్చు

(మొదటి పేజీ తరువాయి) వేదాయపాలెం, చైతన్యపురిలోని శ్రీదుర్గా కాలేజ్ ఆఫ్ నర్సింగ్ నందు జరిగిన నేత్రదాన అవగాహన సదస్సులో ఎం. శార్వాణి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భారతదేశంలో దాదాపు 12 లక్షల మందికి కార్నియల్ అంధత్వమున్నదని, వారిలో 60 శాతం 30 సంవత్సరాల లోపు వారే అన్నారు. వారికి నేత్రదానంచేసి కళ్ళను అమర్చడంవల్ల చూపు పొందగలుగుతారని, అలాగే నేత్రదానం చేసినవారు మళ్లీ జీవించడంవంటి అనుభూతి ఉంటుందని తెలిపారు. నేత్రదానంపై విద్యార్థి దశ నుంచే అవగాహన కలిగి ఉండాలని, నేత్రదానాన్ని ఒక కుటుంబ సాంప్రదాయంగా మార్చుకోవాలని పిలుపునిచ్చారు. మనిషి చనిపోయిన తర్వాత 6 నుంచి 8 గంటలలోపు నేత్రాలను సేకరిస్తారని, పుట్టుకతో 25 శాతం మంది, పోషకాహార లోపం, విటమిన్ ఏ లోపం వల్ల కొంతమంది అంధులుగా మారుతున్నారని డబ్ల్యు.హెచ్.ఓ వివరించిందని అన్నారు. నేత్రదానం తర్వాత ఎలాంటి వికృత రూపం ఉండదని, కేవలం కంటిలోని నల్లగుడ్డు మాత్రమే తీస్తారని, కన్ను యధావిధిగా ఉంటుందని తెలిపారు. ఒక వ్యక్తి నేత్రదానంచేస్తే ఇద్దరికీ కంటిచూపు ప్రసాదించవచ్చని తెలిపారు. నేత్రదానంపై ప్రజల్లో చైతన్యం తెచ్చేందుకు ప్రభుత్వంతోపాటు స్వచ్ఛంద సంస్థలు కృషి చేయాలన్నారు. నేత్రదానానికి వయసుతో సంబంధం లేదని, కంటి అద్దాలు ధరించేవారైనా, బీపీ, షుగర్ వ్యాధిగ్రస్తులైన మరణానంతరం తమ నేత్రాలను దానం చేయవచ్చు అన్నారు. ఎయిడ్స్, హెపటైటిస్, రేబిస్, సిఫిలిస్ వంటి వ్యాధులు ఒకరి నుండి మరొకరికి సంక్రమించే అవకాశం ఉన్నందువల్ల అట్టి వ్యాధులవలన మరణించిన వారి నేత్రాలను సేకరించరు అన్నారు. అనంతరం డాక్టర్ శార్వాణి ని, శ్రీనివాస రావుని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో దుర్గా కాలేజ్ ఆఫ్ నర్సింగ్ వ్యవస్థాపకులు చవ్వా దుర్గారెడ్డి, జిల్లా న్యాయ సేవాధికారి సంస్థ మెంబర్ ఇరగబోయిన శ్రీనివాసరావు, ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ రాష్ట్ర అధ్యక్షులు కుడుముల సుబ్బారావు, విశ్రాంత ఏఎస్ఐ మహబూబ్బాషా, పీ.హెచ్.పీ నాయకులు శాఖవరపు వేణుగోపాల్, గోరంట్ల శేషయ్య, దేవరకొండ శ్రీనివాసులు, ఓ. మస్తానయ్య, జిజిహెచ్ ఆ అప్తమాలజిస్ట్ ఆఫీసర్ బి. శ్రీనివాసరావు, ఎఫ్జ్ పాల్గొన్నారు.

కమిషనరును కలిసిన టిడిపి నాయకులు

విశాలాంధ్ర-కందుకూరు రూరల్: కందుకూరు మున్సిపల్ కమిషనర్ గా బాధ్యతలు స్వీకరించిన కొర్రపాటి అనూష ని మర్యాదపూర్వకంగా కలిసిన తెలుగుదేశం పార్టీ నాయకులు పట్టణ టిడిపి అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు ఆధ్వర్యంలో పట్టణ ప్రధాన కార్యదర్శి ముచ్చు శ్రీను, ఉపాధ్యక్షుడు వడ్డేళ్ల రవిచంద్ర, రాష్ట్ర బీసీ సెల్ కార్యనిర్వాహక కార్యదర్శి చిలకపాటి మధు, రాష్ట్ర తెలుగు యువత ప్రధాన కార్యదర్శి బెజవాడ ప్రసాద్, రాష్ట్ర మైనారిటీ సెల్ అధికార ప్రతినిధి షేక్ రఫీ, పట్టణ మైనారిటీ సెల్ అధ్యక్షుడు షేక్ సలాం, పట్టణ తెలుగు యువత అధ్యక్షుడు సవిడిబోయిన వెంకటకృష్ణ, మాజీ కౌన్సిలర్లు మహర్షి శ్రీను, తలమంచి బ్రహ్మయ్య, పార్టీ నాయకులు షేక్ రూబీ, షేక్ ఫిరోజ్, ముప్పవరపు వేణు, గుమ్మా శివ, కంద్రా నరసయ్య తదితరులు కమిషనర్ ను కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.

మర్రిపాడులో పౌష్టికాహార వారోత్సవాలు

విశాలాంధ్ర -మర్రిపాడు: మర్రిపాడు అంగన్వాడి కేంద్రంలో బుధవారం పౌష్టికాహార వారోత్సవాలను నిర్వహించారు. ఈసందర్భంగా అంగన్వాడీ కార్యకర్త శుభాషిణి మాట్లాడుతూ గర్భిణీలు,బాలింతలు, చిన్నారులు సంపూర్ణ ఆరోగ్యవంతంగా ఉండేందుకు రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడి కేంద్రం ద్వారా పంపిణీ చేస్తున్న పౌష్టికాహారం తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు.ముఖ్యంగా ఆకుకూరలు, కాయగూరలు, గుడ్లు పాలు అధికంగా తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం రమణమ్మ, కార్యకర్తలు, ఆయాలు పాల్గొన్నారు.

వైసీపీని వీడిన దొరువుల పాలెం నాయకులు

విశాలాంధ్ర- ముత్తుకూరు: మండలంలోని దొరువుల పాలెం పంచాయతీకి చెందిన వైసిపి నాయకులు తమకు పార్టీలో ప్రాధాన్యత లేక అనేక అవమానాలు పడలేక ఆ పార్టీని వదిలి సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరడం జరిగిందని వైసీపీని వీడి టీడీపీలో చేరి న నాయకులు తెలిపారు. దొరువుల పాలెంకు చెందిన మాజీ సర్పంచ్ మాజీ ఇసనాక చంద్రశేఖర్ రెడ్డి వర్గం వైసీపీ పార్టీ ఏర్పాటు అయినప్పటి నుండి ఆ పార్టీలోనే ఇటీవల వరకు కొనసాగింది. అయితే 1999 ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అధికారం కోల్పోవడంతో అదే పంచాయతీకి చెందిన తెలుగుదేశం పార్టీకి చెందిన నాయకులు వైసిపిలో చేరడం జరిగింది. దీంతో పంచాయతీలు వైసిపికి తిరుగులేని పట్టుదక్కింది. టిడిపికి కనీసం నాయకులనే వారు లేకపోవడం విశేషం అయితే తెలుగుదేశం పార్టీకి చెందిన నాయకులు కూడా వైసీపీలో చేరడంతో అప్పటినుండి చంద్రశేఖర్ రెడ్డి వర్గానికి వైసీపీలో ప్రాధాన్యత తగ్గింది. దీంతో తమ వర్గానికి చెందిన కొన్ని సమస్యలపై మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి వద్దకు తీసుకొని వెళ్ళిన అవి పరిష్కారం అయ్యేవి కావని అప్పట్లో వాపోయేవారు. అలాగే గత ఎన్నికల్లోదొరువుల పాలెం పంచాయతీలో వైసీపీకి మెజారిటీ తగ్గడంతో అది చంద్రశేఖర్ రెడ్డి వర్గం సక్రమంగా పనిచేయని మెజారిటీ తగ్గిందని మాజీ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి అసహనం వ్యక్తం చేసినట్టు వారు తెలిపారు. అలాగే తెలుగుదేశం పార్టీలో గతంలో ఉన్నవారు తాము కొత్తగా చేరిన వారము కలిసి పనిచేసే విధంగా సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి హామీ ఇచ్చారని అందువల్లే తాము తెలుగుదేశం పార్టీలో చేరడం జరిగిందని నాయకులు తెలిపారు. వైసీపీలో తాము అనేక అవమానాలు ఎదుర్కొన్నామని కష్టపడి పనిచేసిన తమకు విలువ లేకుండా పోయిందని అందువల్లే తెలుగుదేశం పార్టీల్లో చేరినట్టు వారు తెలిపారు. త్వరలో పంచాయతీ కేంద్రంలో బహిరంగ సభ ఏర్పాటు చేసి మరింతమంది వైసీపీ కార్యకర్తలు టిడిపిలో చేరే విధంగా చేస్తామని అలాగే పార్టీ అభివృద్ధికి కృషి చేస్తామని వారు తెలిపారు. వీరి చేరికకు పంచాయతీ నాయకులు పేర్నాటి రామ్మోహన్ రెడ్డి, మునుకూరు మురళీధర్ రెడ్డి కృషి చేసినట్టు తెలిసింది. ఇస్కాక చంద్రశేఖర్ రెడ్డి వర్గానికి చెందిన మారం రెడ్డి విక్రమ్ రెడ్డి, ఇసనాక విష్ణువర్ధన్ రెడ్డి, దువ్వూరు గోపాల్ రెడ్డి, సన్నారెడ్డి శ్రీనివాసులురెడ్డిలు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి చేత కండువాలు కప్పించుకుని పార్టీలో చేరారు. అనంతరం సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి నెల్లూరులోని ఇస్సనాక చంద్రశేఖర్ రెడ్డి నివాసానికి వెళ్లి ఆయనను పరామర్శించారు. ఈ సందర్భంగా పార్టీల చేరిన విక్రం రెడ్డి శాలువాతో సోమిరెడ్డిని సన్మానించారు.

ఉచితంగా మట్టి గణపతులను పంపిణీ చేసిన అళహరి సుధాకర్

విశాలాంధ్ర -కావలి: నెల్లూరు జిల్లా, కావలి జనసేన పార్టీ కార్యాలయంలో వినాయకచవితి పండుగ సందర్భంగా జనసేన పార్టీ అధినేత, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆశయాలకు అనుగుణంగా పర్యావరణ పరిరక్షనకు అనుగుణంగా 1000 కి పైగా బంకమట్టితో తయారు చేసిన వినాయక విగ్రహాలను కావలి జనసేన పార్టీ ఇంచార్జ్ అళహరి సుధాకర్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ ఇటీవల తమ అధినేత పవన్ కళ్యాణ్ పుట్టినరోజు సందర్భంగా కావలి నియోజకవర్గంలో ఆక్సిజన్ ఇచ్చే వేలాది మొక్కలను అంతటా పంపిణీ చేయడం జరిగిందన్నారు. వినాయక చవితి సందర్భంగా వాతావరణాన్ని కాలుష్యం చేయకుండా ఉండాలని ఉద్దేశంతో బంక మట్టి వినాయక ప్రతిమలను నియోజకవర్గ ప్రజలకు అందించడం జరుగుతుందన్నారు. ఈ బంక మట్టి వినాయక విగ్రహాలలో ఆక్సిజన్ విడుదల చేసే వివిధ రకాల మొక్కలు వచ్చేలా విత్తనాలను ఉంచడం జరిగిందన్నారు. విగ్రహాలను నీటిలో కాకుండా భూమిలో నిమర్జనం చేస్తే అక్కడ చెట్టు వస్తుందన్నారు. ఈ అవకాశాన్ని కావలి ప్రజలు, జనసేన నాయకులు, జనసైనికులు, వీరమహిళలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు... ఈ కార్యక్రమంలో కో ఆర్డినేటర్ సుధీర్, నాయకులు శ్రీను, మండ శ్రీను, కొప్పోలు లక్ష్మి, ఇంటూరి ప్రసన్న, యామిని తదితరులు పాల్గొన్నారు.

పౌష్టికాహారంతో తల్లి బిడ్డ సురక్షితం : సిడిపిఓ

విశాలాంధ్ర- బిట్రగుంట: బోగోలు మండలంలోని ముంగమూరు, చెన్నారాయునిపాలెం, కోవురుపల్లి అంబేద్కర్ నగర్ గ్రామాలలో కావలి ఐసిడిఎస్ ప్రాజెక్టు అధికారుల ఆధ్వర్యంలోబుధవారం పోషకాహార మాసోత్సవ కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. చెన్నారాయుని పాలెంలో కావలి ప్రాజెక్టు అధికారి సౌజన్య, సూపర్వైజర్ సుభాషిని, మంగమూరులో సెక్టార్ సూపర్వైజర్ కోటేశ్వరి, అంబేద్కర్ నగర్ లోసుప్రజ ఆధ్వర్యంలో ఆయా అంగన్వాడిల పరిధిలోని గర్భవతులకు శీమంతాలు అన్న ప్రాసనలు నిర్వహించారు. అనంతరం వారుమాట్లాడుతూ తల్లి బిడ్డ సురక్షితంగా ఉండాలంటే గర్భవతిగా ఉన్నప్పటి నుండే బలమైన పౌష్టికాహారం తీసుకోవాలని, క్రమంతప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించు కోవడంతోపాటు, తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషకాలు లభించే పరిసరాలలో దొరికే ఆకుకూరలు, చిరుధాన్యాలు తీసుకోవాలన్నారు. దానివలన రక్తంలోహిమోగ్లోబిన్ శాతంపెరిగి రక్తహీనతను అరికట్ట వచ్చన్నారు. పై కార్యక్రమంలో ఆయా అంగన్వాడి కార్యకర్తలు, స్థానిక ప్రజా ప్రతినిధులు, గర్భవతులు బాలింతలు తదితరులు పాల్గొన్నారు.

చవితి విగ్రహాల ఏర్పాటుకు అనుమతి తప్పనిసరి:ఎస్సై

విశాలాంధ్ర-ఉదయగిరి: మండలంలో వినాయక చవితి ఉత్సవాల సందర్భంగా విగ్రహాలు పెట్టేందుకు అనుమతులు తప్పనిసరి అని స్థానిక ఎస్ఐ ఇంద్రసేనారెడ్డి అన్నారు. బుధవారం పోలీస్ స్టేషన్ లో విలేకరులతో ఆయన మాట్లాడుతూ జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు వినాయక చవితి సందర్భంగా నెలకొల్పిన విగ్రహాల జాగ్రత్తల గురించి తెలియజేశారు. విగ్రహాలు నెలకొల్పే వారికోసం ఈ ఏడాది సింగిల్ విండో సిస్టంలో అనుమతులు పొందే విధంగా ప్రభుత్వం రూపకల్పన చేసిందని ఈ విధానం ప్రకారం ఆన్లైన్ లో విగ్రహాలు పెట్టేందుకు అనుమతుల కోసం దరఖాస్తు చేసుకోవాలని ఆయన సూచించారు. విగ్రహ పరిసరాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరిగినా ఉత్సవ కమిటీ పూర్తి బాధ్యత వహించవలసి ఉంటుందని ఆయన హెచ్చరించారు.

వినాయక చవితిని పర్యావరణహితంగా జరుపుకోవాలి

పట్టణ జనవిజ్ఞానవేదిక అధ్యక్షులు తోట వెంకటేశ్వర్లు విజ్ఞప్తి

విశాలాంధ్ర -కావలి: ప్రతి ఏడాదీ గణపతి నవరాత్రులను అత్యంత వేడుకగా జరుపుకునే ప్రజలు వీధి వీధి కూడలులలో అతిభారీ వినాయక విగ్రహాలను పర్యావరణానికి హాని కలిగించే విగ్రహాలను ఏర్పాటుచేసుకుని కోలాహలంగా జరుపుతుంటారని పర్యావరణానికి కీడు కలిగించే వివిధ రసాయనాలతో తయారుచేసే విగ్రహాల నుండి ఆక్సిజన్ ను కలుషితం చేసే ప్రమాదముందని అలాగే విగ్రహాలను నిమజ్జనం 'నీరు విషతుల్యం అవుతుందన్నారు. అగ్నిప్రమాదాలు జరగకుండా చూడాలన్నారు. సాయంత్రం వేళల్లో ప్రదర్శించే సాంస్కృతిక కార్యక్రమాల్లో సినీ-రికార్డింగ్ డాన్సులను అశ్లీల అర్ధనగ్న రీతిలో ప్రదర్శించకుండా ., సాంస్కృతిక కాలుష్యాన్ని కూడా కలుగకుండా ఉత్సవ కమిటీలు చూడాలన్నారు.

సీఐ కి పాత్రికేయుల వీడుకోలు

విశాలాంధ్ర- ఉదయగిరి: గత మూడు సంవత్స రాలుగా ఉదయగిరి సర్కిల్ ఇన్స్పెక్టర్ గా విధులు నిర్వహించి ఎన్నో ప్రశంసలు పొందిన సిఐ వేల్పుల గిరిబాబు బదిలీ అయిన సందర్భంగా స్థానిక జర్నలిస్టు ఆధ్వర్యంలో బుధవారం ఉదయగిరిలోని జర్నలిస్టు మిత్రులు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వేల్పుల గిరిబాబు మాట్లాడుతూ మారుమూల ప్రాంతమైన ఉదయగిరి కి తాను ఇష్టపూర్వకంగా రాలేదని కానీ ఉదయగిరి ప్రజల ఆత్మీయత చూసిన అనంతరం తిరిగి వెళ్ళాలి అనిపించడం లేదని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీ ఎంఎఫ్ నాయకులుగొల్లపల్లి సుధాకర్,కంభంపాటి వెంకటేశ్వర్లు,షేక్ గౌస్ బాషా,షేక్ నాయబ్,ఎర్రగుంట్ల సునీల్, గుండ్లపల్లి, షేక్ అబ్బాస్,వెంకట్, డోలా శీను, ఓంకారం ప్రసాద్, మిట్ట బాలయ్య, గద్దం ప్రసాద్, గొల్లపల్లి జార్జ్, షేక్ మస్తాన్, తదితరు పాల్గొన్నారు.

అరబిందో ఫార్మా ఫౌండేషన్ వితరణతో వాటర్ ప్లాంట్

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు : శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా చేజర్ల మండలానికి చెందిన రెడ్డి వారి కండ్రిక గ్రామంలోధరణి సేవా సమితి ఆధ్వర్యంలో అరబిందో ఫార్మా ఫౌండేషన్ ఆర్థిక సహాయంతో దాదాపు 5 లక్షల రూపాయల విలువైన రెండు వేల లీటర్ల తాగునీటి ఆర్ ఓ ప్లాంట్ను ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా చేజర్ల మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు తూమాటి విజయభాస్కర్ రెడ్డి మాట్లాడుతూ ప్రొఫెసర్ యల్లాల వెంకట రామిరెడ్డి ధరణి సేవా సమితి మేనేజింగ్ ట్రస్టీయల్లాల మంజులచొరవతో రెడ్డివారి కండ్రికలో అరబిందో ఫార్మా ఫౌండేషన్ వారి వితరణతో వాటర్ ప్లాంట్ ను ప్రారంభించారు. ధరణి సేవా సమితిబాల్ రెడ్డి సుధాకర్ రెడ్డిమాట్లాడుతూ ఇప్పటివరకు నెల్లూరు జిల్లాలో బుక్కాపురం, కాటేపల్లి, శంఖవరం, వింజమూరులో నినదుమూరు, కొత్తూరు, నెల్లూరులోని జివిఆర్ఆర్ కాలేజ్, మాముదూరు మహిమలూరు, కంభంపాడు, డీసీపల్లి,చేజర్లలోనిఉలవపల్లి , బుచ్చిరెడ్డిపాలెం, నెల్లూరులోని విక్రమసింహపురి విశ్వవిద్యాలయం మొదలైన 14 ప్రాంతాలలో ఇప్పటి వరకు దాదాపు70 లక్షల రూపాయలు విలువైన 2000 లీటర్ల తాగునీటి ఆర్వోప్లాంట్లను ధరణిసేవాసమితి సౌజన్యంతో ఇండియన్ఆయిల్ కార్పొరేషన్, వేదాంత ఆయిల్ కంపెనీ, రిలయన్స్, కోరమాండల్, నయారా, స్పీక్, జేసెన్స్ మొదలైన పరిశ్రమల ద్వారా ఆర్వో ప్లాంట్లు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ గంగవరం కృష్ణారెడ్డి, పలసాని సురేష్, లెక్కల రామిరెడ్డి గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

వరద బాధితులకు రూ 1లక్ష ఆర్థిక సహాయం

విశాలాంధ్ర-కందుకూరు రూరల్: ఆంధ్రప్రదేశ్ లో ఇటీవల కురిసిన భారీ వర్షాలు, వరదలు విజయవాడను ముంచెత్తడంతో జనజీవనం స్తంభించిన సంగతి తెలిసిందే. వరదల్లో చిక్కుకున్న ప్రజలకు సహాయార్థం కందుకూరు నియోజవర్గంలోని ప్రజా ప్రతినిధులు వరద సహాయార్థం రూ 1 లక్ష డిడిని కందుకూరు సబ్ కలెక్టర్ తిరుమణి పూజకు అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వరదల్లో చిక్కుకున్న ప్రజలకు సహాయం చేయాలనే ఆలోచనతో ఆర్థిక సహాయం అందించటం అభినందనీయమని తెలిపారు. ఆర్థిక సాయం అందజేసిన వారిలో వలేటివారిపాలెం జడ్పిటిసి ఇంటూరి భారతి, కందుకూరు జడ్పిటిసి తొట్టెంపూడి అనసూర్యమ్మ, కందుకూరు ఎంపీపీ ఇంటూరి సుశీల, విక్కిరాల పేట సర్పంచ్ గంగవరపు సునంద, కొండి కందుకూరు సర్పంచ్ కుమ్మర బ్రహ్మయ్య, పాలూరు దొండపాడు మాజీ సర్పంచ్ గోసల వెంకా రెడ్డి, ఉలవపాడు కీర్తి చిరంజీవి, ఏకాంబరం విశ్వనాథంలు పాల్గొన్నారు.

పౌష్టికాహారం ద్వారా బిడ్డలు ఆరోగ్యం త్వరితగతిన ఎదుగుదల

విశాలాంధ్ర-రాపూరు:మంచి పౌష్టికా హారం ద్వారా పిల్లలకు ఆరోగ్యం త్వరితగతిన ఎదుగుదల అని వేపినాపి సెక్టార్ అంగన్వాడి సూపర్ వైజర్ పి.సౌజన్య తెలియజేసారు. రాపూరు ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధి లో పోషణ్ మహన్ మాసోత్సవలలో బాగాంగా రాపూరు మండలంలో ని వెపినాపి సెక్టార్ పరిధిలోని కుమ్మరిగుంట గ్రామంలోని ఎస్ సి అంగ న్వాడి కెంద్రంలో బుదవారం సిడిపి ఓ సునంద పర్యేక్షణలో సూపర్ వైజర్ సౌజన్య అద్వర్యాన తల్లులకు, కిశోరి బాలికలకు, గర్భవతు లకు పౌష్టికాహారం పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సూపర్ వైజర్ సౌజన్య మాట్లా దుతు, గర్భవతులు, బాలింతలు తప్పని సరిగా సేంద్రియ ఎరువులతో పండించిన ఆకు కూరలు, కూర గాయలు అధికంగా తీసుకోవాలని దానివలన పిల్లలు ఆరోగ్యంగా ఎదుగుదల వుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో కార్యకర్తలు చందనా, సరస్వతి, సుజాతా, అశా వర్కర్ అమరావతి, గర్భవతులు, బాలింతలు,పిల్లలు పాల్గొన్నారు.

విజయవాడకు నెల్లూరు కార్పొరేషన్ పారిశుధ్య కార్మికులు

విశాలాంధ్ర- నెల్లూరు కార్పొరేషన్: వరద ముంపుతో విజయవాడలో పారిశుద్యం అధ్వాన్నంగా తయారైంది. విజయవాడ నగరానికి పారిశుద్ధ్య సేవలు అందించేందుకు నెల్లూరు కార్పొరేషన్ నుంచి పారిశుద్ధ్య కార్మికులు తరలివెళ్లారు. సిఎం చంద్రబాబు నాయుడు, పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్. పొంగూరి నారాయణల ఆదేశాల మేరకు నెల్లూరు నగర పాలక సంస్థ కమిషనర్ సూర్యతేజ నేతృత్వంలో విజయవాడ వరద ముంపు ప్రాంతాలలో పారిశుధ్య నిర్వహణ పనులు చేపట్టేందుకు 166 మంది పారిశుధ్య కార్మికులు తరలి వెళ్లారు. 4 శానిటరీ ఇన్స్పెక్టర్లు ,5సచివాలయం శానిటేషన్ కార్యదర్శులు, 10మేస్త్రీలుతో బుధవారం 5 బస్సులలో తరలి వెళ్లారు. స్థానిక కార్పొరేషన్ కార్యాలయం ప్రాంగణం నుంచి బస్సులను అదనపు కమిషనర్ శర్మద, ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ చైతన్య ప్రారంభించారు. ఇంజనీరింగ్ విభాగం నుంచి ఈ.ఈ చంద్రయ్య, డి.ఈ లు సురేష్, అనిల్ కుమార్ విజయవాడ విధుల్లో పాల్గొంటున్నారు. కార్యక్రమంలో శానిటేషన్ విభాగం అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

పేర్లు మార్చడమేనా చంద్రబాబు పరిపాలనా: వైసిపి

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు : చంద్రబాబుపై ధ్వజమెత్తిన మాజీఎంపీమేకపాటిరాజామోహన్ రెడ్డి.మేకపాటి గౌతంరెడ్డి సంగం బ్యారేజీ, నల్లపురెడ్డి శ్రీనివాసులు రెడ్డి నెల్లూరు బ్యారేజీ పేర్లను మార్చడంపై నెల్లూరు నగరంలోని వైఎస్ఆర్ కాంగ్రెస్పార్టీ జిల్లా కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో రాజమోహన్ రెడ్డి మాట్లాడుతూ చంద్రబాబు ప్రభుత్వం దుర్మార్గమైన ఆలోచన విధానంలో వెళ్తుందని విమర్శించారు. నెల్లూరు జిల్లాకు మంచి పేరు తీసుకునివచ్చి ప్రజల హృదయాలలో చిరస్థాయిగా ఉన్నారు. ?రెడ ్డిశ్రీనివాసులురెడ్డి, మేకపాట ిగౌతంరెడ్డి ఎర్లు తొలగించడం దుర్మార్గమన్నారు. నెల్లూరు,సంగం బ్యారేజీలకు నల్లపరెడ్డి శ్రీనివాసులు రెడ్డి,మేకపాటి గౌతంరెడ్డి పేర్లను తొలగించడం సరికాదు. మాజీ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ సంగం బ్యారేజ్ కి మేకపాటి గౌతమ్ రెడ్డి పేరు,నెల్లూరు బ్యారేజీకినల్లపురెడ్డిశ్రీనివాసులు రెడ్డి పేరుపెడితేవాటినిటి డిపి ప్రభుత్వం తొలగించడం దారుణమని వరద బాధితులను ఆదుకో వడం, ప్రజలకు ఇచ్చిన హామీలను అమలుచేయడం పక్కన పెట్టి చంద్రబాబు నాయుడు ప్రాజెక్టుల పేర్లు తొలగింపు రాజకీ యాలు చేస్తున్నారని మాజీమంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి ఆరోపించారు. జిల్లా అధ్యక్షులు ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ సంగం బ్యారేజ్ కు మేకపాటి గౌతరెడ్డి పేరును నెల్లూరు బ్యారేజీకి నిజాయతీ పరుడుగా ఉన్న నల్లపురెడ్డి శ్రీనివాసులు రెడ్డిపేర్లను తొలగించడం దుర్మార్గమన్నారు. ఈ సమావేశంలో జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఆనం అరుణమ్మ ఆత్మకూరు మాజీ శాసన సభ్యులు మేకపాటి విక్రమ్ రెడ్డి, విజయ డైరీ చైర్మన్ రంగారెడ్డి రూరల్ వైసిపి నాయకులు ఆనం విజయ కుమార్ రెడ్డి ముత్తుకూరువైసిపి నాయకులు మెంటవిష్ణువర్ధన్రెడ్డి,మార్కెటింగ్ కమిటీ మాజీ చైర్మన్ కోటేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

15వ తేదీలోపు ఈ క్రాప్ నమోదు చేయించుకోవాలి

కందుకూరు వ్యవసాయ ఉపసంచాలకులు

విశాలాంధ్ర-వలేటివారిపాలెం: బుధవారం వలేటివారిపాలెం మండలంలో రైతు సేవ కేంద్రం నందు మండల వ్యవసాయ అధికారి వలేటివారిపాలెం వారి అధ్యక్షన అన్ని గ్రామ వ్యవసాయ మరియు ఉద్యానవన సహాయకులకు పంట కోత ప్రయోగాలపై శిక్షణ కార్యక్రమం మరియు డిపార్ట్మెంట్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంనకు కందుకూరు సహాయ వ్యవసాయ సంచాలకులు మాట్లాడుతూ ఈ పంట నమోదు సెప్టెంబర్ 15 లోపు పూర్తి చేయాలి అని ఆదేశాలు ఇవ్వడం జరిగింది సీజన్ మొదలైనది కాబట్టి ప్రతి ఒక్కరు రైతులకు అందుబాటులో ఉండాలని సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అన్ని గ్రామ వ్యవసాయ మరియు ఉద్యానవన సహాయకులు పాల్గొన్నారు.

స్థానికంగా దొరికే ఆహార పదార్థాలు తీసుకోవాలి: సిడిపిఓ

విశాలాంధ్ర-ఒలేటివారిపాలెం: కందుకూరు ప్రాజెక్టు వలేటివారిపాలెం 2 సెక్టర్ లో సీడీపీవో శర్మిష్ట సూచనల మేరకు సూపర్వైజర్ సునీత ఆధ్వర్యంలో నూకవరం గ్రామంలో పోషణ మహా కార్యక్రమం జరిపారు. ఎనీమియా గ్రోత్ మానిటరింగ్ కాంప్లిమెంటరీ ఫీడింగ్, పోషణ బీ పాదిమాభి మొదలగు అంశాల గురించి మనం రోజు తీసుకునే ఆహారం లో స్థానికంగా పండించే ఆహారపదార్థాలు మిల్లెట్స్, ఎక్కువుగా తీసుకోవాలని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో భాగంగా అక్షరాభ్యాసం జరపటం జరిగింది. ఈ కార్యక్రమానికి అనిత, స్కూల్ టీచర్ సుధారాణి, ధనలక్ష్మి, అలేఖ్య మరియు గర్భవతి లు గ్రామస్తులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

అంగన్వాడీల్లో పౌష్టికాహారం

విశాలాంధ్ర-ముత్తుకూరు: ప్రభుత్వాలు అంగన్వాడీల ద్వారా పిల్లలకు, బాలింతలకు, గర్భవ తులకు అందించే ఆహారం పౌష్టికాహారమని దానిని వృధా చేయవద్దని ఐసిడిఎస్ ప్రాజెక్ట్ డైరెక్టర్ హీనసుజన్ తెలిపారు. పౌష్టికాహార వారోత్సవాల సందర్భంగా పెదతా పోలూరు పంచాయతీ కేంద్రంలో ఉన్న అంగన్వాడీ కేంద్రంలో బుధవారం పౌష్టికాహార వారోత్సవాలు కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ప్రాజెక్ట్ డైరెక్టర్ బాలింతలు, గర్భవతులు, కిషోర బాలికలతో మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అంగన్వాడీ కేంద్రం పరిధిలోని వారికి పౌష్టికాహారాన్ని అందిస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఇందుకూరుపేట ఐసిడిఎస్ ప్రాజెక్ట్ ఆఫీసర్ రాజ్యలక్ష్మి, సూపర్వైజర్ మంజుల, అంగన్వాడీ వర్కర్లు, జ్యోతి, పోలమ్మ, షర్మిల, షాహిదా, నాగమ్మ, రాజేశ్వరి, ఎం ఎస్ కె. రాజమ్మ, ఏఎన్ఎం. వెంకటలక్ష్మి, ఆశ వర్కర్ సునీత తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఐని కలిసిన టిఎన్ఎస్ఎఫ్ నేతలు

విశాలాంధ్ర-ముత్తుకూరు: ముత్తుకూరు ఎస్సైగా ఇటీవల పదవి బాధ్యతలు చేపట్టిన విశ్వనాథరెడ్డిని టీఎన్ఎస్ఎఫ్ నేతలు బుధ వారం కలిసి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముత్తుకూరు పోలీసు స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్గా నూతనంగా పదవి బాధ్యతలు చేపట్టిన గౌరవనీయులు విశ్వనాథ రెడ్డి గారితో మండల తెలుగు నాడు విద్యార్థుల మండల అధ్యక్షుడు బండ్ల.ఉపేంద్ర ఆధ్వర్యంలో మర్యాద పూర్వకంగా కలిసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో తెలుగు యువత జిల్లా ఉపాధ్యక్షులు తలారి. ధనుంజయ్, మండల టి ఎన్ఎస్ఎఫ్ ఉపాధ్యక్షులు యనమల. రాజేష్, శ్రీకాంత్, లీల మనోహర్, షణ్ముగం,మూర్తి తదితరులు పాల్గొని మండల స్థాయిలో ఉన్న విద్యార్థుల సమస్యలను ఎస్ఐ దృష్టికి తీసుకురావడం జరిగిందన్నారు. దానికి అనుగుణంగా చర్యలు చేపడతామని తెలియ చేయడం జరిగింది.

ఎత్తు బడి ఖర్చులకు ఉపసర్పంచ్ చేయూత

విశాలాంధ్ర-మను బోలు: మనుబోలు ఎత్తుబడి ఖర్చులకు జట్ల కొండూరు ఉప సర్పంచ్ ఆవుల తులసి రామ్ యాదవ్ చేయూత నిచ్చారు. మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి అడుగుజాడల్లో నడుస్తూ గ్రామంలో ప్రజలకి ఏపుడూ అందుబాటులో ఉంటున్న జట్లకొండూరు వైస్ ప్రసెడెంట్ ఆవుల తులసి రామ్ యాదవ్, ఆవుల జగదీష్ యాదవ్, కొండూరు సత్రం లో పురేటి శేషయ్య గిరిజనుడ చనిపోతే అంత్యక్రియలు కాను నానుంచి బుధవారం కర్మంత్రాల వరకు 18000 ఖర్చులతో వారి కుటుంబ సభ్యులతో కలిసి దగ్గరుండి కార్యక్రమంను జరిపించారు. జట్ల కొండూరు పంచాయితీ ప్రజలకు ఏ కష్టం వచ్చిన వాటిని తీర్చేదానికి ఎపుడు ముందు వరసలో ఉంటామన్నారు. జట్లకొండూరు పంచాయతీ అన్ని విధాలుగ అభివృద్ధి చేసిన కాకాణికి గ్రామ ప్రజలు ఎపుడు రుణపడి ఉంటాము అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వార్డ్ మెంబెర్ బద్దిపూడి సురేష్,కట్టుమూరి శ్రీనివాసులు, ఈపూరు రవి,కిష్టం శ్రీనివాసులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

వ్యాధులపై తగు చర్యలు చేపట్టాలి:సిపిఎం

విశాలాంధ్ర -కావలి: సీజనల్ వైరల్ వ్యాధుల వలన జ్వరాలు, దగ్గు, జలుబు, విపరీతమైన ఒల్లు నొప్పులు, ఇంకా ఇతర వ్యాధులతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని వ్యాధులను అరికట్టాలని బుధవారం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఆర్డీవోకి అర్జీ నివ్వడం జరిగింది. అనంతరం సిపిఎం పట్టణ కార్యదర్శి పసుపులేటి పెంచలయ్య మాట్లాడుతూ పట్టణంలో ప్రజలకు ఇప్పటికే వైరల్ జ్వరాలు,జలుబు, దగ్గు, ఒళ్ళు నొప్పులు ఇంకా ఇతర వ్యాధులతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు జి మధుసూదన్ రావు, బి కృష్ణయ్య, పి తిరుపాలు, ఎం వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

ఆర్ఎస్ఆర్ అధ్యాపకులకు ఇండోర్ గేమ్స్

విశాలాంధ్ర-బిట్రగుంట : బోగోలుమండలం కడనూతలలోని రామిరెడ్డిసుబ్బరామిరెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలోగురుపూజోత్సవాన్ని పురస్కరించుకొని బుదవారం అధ్యాపక మరియు అధ్యాపకేతర సిబ్బందికి ఇండోర్ గేమ్స్ నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పివిఎన్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగావారు మాట్లాడుతూ మహిళా అధ్యాపకు లకు, మరియు పురుష అధ్యాపకులకు వేరువేరుగా ఇండోర్ గేమ్స్ నిర్వహించి గెలుపొం దిన అధ్యాపకులకు గురుపూజోత్సవ రోజు బహుమతులు అందజేయడం జరుగుతుందని తెలిపారు. పై కార్యక్రమంలో అధ్యాపక మరియు అధ్యాపకేతర సిబ్బంది, ఎన్ఎస్ఎస్ సమన్వయకర్త, వాలంటీర్లు తదితరులు పాల్గొనివిజయవంతం చేశారని తెలిపారు.

పౌష్టికాహారంతో ప్రతి ఒక్కరికి ఆరోగ్యం: సూపర్వైజర్

విశాలాంధ్ర -మనుబోలు: పౌష్టికాహారంతోనే ప్రతి ఒక్కరు ఆరోగ్యంగా ఉండే అవకాశాలు ఉన్నాయని ఐసిడిఎస్ సూపర్వైజర్ సిహెచ్. రమణమ్మ తెలిపారు. వెంకటాచలం ఐసిడిఎస్ ప్రాజెక్ట్ సిడిపిఓ విజయలక్ష్మి ఆదేశాల మేరకు మనుబోలు మండలం బద్వేలు(2) పల్లెపాలెం గ్రామ అంగన్వాడి కేంద్రాల్లో బుధవారం పోస్టికాహర వారోత్సవాల కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గర్భవతులు బాలింతలు తప్పనిసరిగా పోస్టికాహారం తీసుకోవడం వల్ల వారి పిల్లలు ఆరోగ్యంగా పెరిగే అవకాశం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం చంద్రకళ ,ఆశ సుందరమ్మ ,అంగన్వాడి వర్కర్లు: ఉమా, రాధ, రమణమ్మ ,వెంకట రమణమ్మ ,సుబ్బమ్మ, దొరసానమ్మ, సంపూర్ణమ్మ, ముత్యాలమ్మ ,కల్పనా తదితరులు పాల్గొన్నారు.

పేదల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం: జనసేన

విశాలాంధ్ర బ్యూరో-నెల్లూరు : పేదల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని జనసేన పార్టీ సీనియర్ నేత గునుకుల కిషోర్ కోర్ కమిటీ సభ్యుడు నూనె మల్లికార్జున్ యాదవ్ల అన్నారు. బుధవారం నగరంలోని గోమతి నగర్ జనసేన పార్టీ జిల్లా కార్యాలయంలో జనవాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన బాధితుల నుండి అర్జీలు స్వీకరించారు. సమస్యలను క్షుణ్ణంగా అడిగి తెలుసుకున్నారు. అనంతరం వారు విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పేదల పట్ల చిత్తశుద్ధితో పనిచేస్తుందని పేర్కొన్నారు. గతంలో ఇలాంటి పరిస్థితులు ఎన్నడూ లేవని గుర్తుచేశారు. విజయవాడలో వరద బాధితులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఎప్పటికప్పుడు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అధికారులతో పర్యవేక్షిస్తు న్నారని చెప్పారు. వరద బాధితులకు అన్ని విధాల అండగా ఉండేందుకు రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న కృషి హర్షనీయమన్నారు. జనసేన పార్టీ శ్రేణులు కూడా సహాయక చర్యల్లో నిరంతరాయంగా పనిచేస్తున్నారని అన్నారు. జనవాని కార్యక్రమాన్ని జనసేన పార్టీ జాతీయ మీడియా అధికార ప్రతినిధి వేములపాటి అజయ్ కుమార్ సూచనమేరకు చేపట్టడం జరిగిందన్నారు.ఈకార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు లీగల్ సెల్ రాజేష్, లాయర్ శరత్, లాయర్ సుభాషిని పాల్గొన్నారు.

అదాని వరల్డ్ స్కూల్ కి ఎడ్యుకేషనల్ ఎక్సలెన్స్ అవార్డు



విశాలాంధ్ర బ్యూరో-నెల్లూరు : అదాని వరల్డ్ స్కూల్2024 విద్యాసంవత్సరంకి గాను అరుదైన ఎడ్యుకేషనల్ ఎక్సలెన్స్ అవార్డు-2024కి ఎంపిక అయ్యిందని బుధవారం అదాని పాఠశాల ప్రధానోపాధ్యాయులు సత్యనారాయణ సిరియాల ఒక ప్రకటన లో తెలిపారు. ఈ సందర్భగా ఆయన మాట్లాడుతూ తమ పాఠశాలలో సృజనాత్మకతో కూడిన విద్యా విధానంతో విద్యార్థులకు విద్యాభోదన జరుగుతోందని, విద్యార్థి అవగాహన స్థాయిని దృష్టిలో ఉంచి ప్రణాళికతో కూడిన విద్యను అందిస్తున్నామని చెప్పారు. పాఠశాలలో విద్యార్థులు మానసిక ఎదుగుదల తో పాటు శారీరక ఎదుగుదల తో కూడిన క్రీడల్లో నైపుణ్యాన్ని ప్రదర్శిస్తున్నారని అందులో చెస్ , తైక్వాండ్, లాంగ్ జంప్, కోకో,వాలీ బాల్ వంటి క్రీడల్లో మా విద్యార్థులు జాతీయ స్థాయిలో రావడం మాకు గర్వ కారణం అన్నారు. విద్యార్థులకు నాణ్యత,మంచి పోషకాల తో కూడిన భోజనం సదు పాయం కలిపిస్తున్నారని పేర్కొన్నారు. ఇటువంటి మా పాఠశాలకు ఎడ్యుకేషనల్ ఎక్సలెన్స్ అవార్డు -2024 అరుదైన గౌరవం దక్కడం మాకు అత్యంత గర్వకారణం అన్నారు.

అధికారులు తప్పు చేసి గిరిజన ఉద్యోగిని బలి చేయడం తగదు

యానాదుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కెసి పెంచలయ్య

విశాలాంధ్ర -కావలి: కావలి తాహసీల్దార్ కార్యాలయంలో ఆఫీసు సబార్డినేట్ గా పని చేస్తున్న గిరిజన ఉద్యోగి చలంచర్ల సాయిబాబా పదవీ విరమణ విషయంలో అధికారులు తప్పులు చేశారని, దీనిని నుంచి తప్పించుకునేందుకు సాయిబాబాను బలి చేసేందుకు ప్రయత్నాలు చేస్తున్నారని ఈ సంఘటన పై సమగ్ర విచారణ జరిపి న్యాయం చేయకపోతే ఈనెల 9వ తేది నుంచి కావలి ఆర్డీవో కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమాలు చేపడతామని యానాదుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కెసి పెంచలయ్య పేర్కొన్నారు.బుధవారం పట్టణంలోని జర్నలిస్టు క్లబ్ నందు ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో సాయిబాబాతో కలిసి కెసి పెంచలయ్య మాట్లాడారు. ఉద్యోగికి సంబంధించిన ఎస్టాబ్లిష్మంట్ క్లర్క్ ఆధీనంలో ఉంటుందని, అలాంటప్పుడు ఇతరులు దిద్దేందుకు అవకాశం ఎలా ఉంటుందని ప్రశ్నించారు. అలానే డ్రాయింగ్ ఆఫీసర్ జీతాల బిల్లు ఎలా పెట్టాడని, వీరిపై చర్యలు తీసుకోకుండా గిరిజన ఉద్యోగిపైనే కేసు పెట్టడం ఏమిటని నిలదీశారు. దీని వెనుక లక్షలు చేతులు మారినట్లు తెలుస్తుందని ఆరోపించారు.ఈ విషయంపై సమగ్ర విచారణ జరిపి భాద్యులందరిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనియడల కావలి కార్యాలయం ముట్టడించేందుకు కూడా వెనుకాడబోమని తెలిపారు. ఈ విషయం పై గత కొద్ది రోజుల క్రితం ఆర్డీవో ను యానాదుల సంక్షేమ సంఘం ద్వారా ప్రశ్నిస్తే అసలు మా కార్యాలయం కు కూడా రావద్దు అని అన్నారని రావద్దు అళటానికి ఈయన ఎవరు అని ప్రశ్నించారు. అలానే సాయిబాబా కు సంబంధించిన ఇంక్రిమెంట్ లు ,ఆయనకు రావాల్సిన అన్ని వెంటనే అందజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సాయిబాబా భార్య మాజీ మున్సిపల్ చైర్మన్ చలంచర్ల దేవసేన, యానాదుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు మానికల మురళీ, ప్రధాన కార్యదర్శి మాకాని రవీంద్రబాబు, మహిళా అధ్యక్షురాలు చెంబేటి ఉష, రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శులు తిరివీధి సతీష్ చంద్ర, చలంచర్ల కలుగోలమ్మ, కత్తి ఆదిశేషయ్య పాల్గొన్నారు.

విపత్తు వరద సహాయక ప్రత్యేక అధికారిగా చంద్రశేఖర్ రెడ్డి

విశాలాంధ్ర- బుచ్చిరెడ్డి పాలెం : విజయవాడ వరద సహాయ చర్యల్లో భాగంగా నగర కమిషనర్ చంద్రశేఖర్ రెడ్డిని విజయవాడ ముంపు ప్రాంతాలకు పారిశుద్ధ్యం తాగునీరు, ఆహరం వంటి పలు అంశాలపై ప్రత్యేక అధికారి రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఇ సహయ చర్యల్లో భాగంగా జోరు వానలో ఉప్పొంగే నీటిలో కూడా బాధితులకు ఆహారం, తాగునీరు,ఆహరం అందేలా చర్యలు తీసుకుంటున్నారు. మనుషులు వెళ్లలేని చోటుకి పడవల ద్వారా ఆహారం అందిస్తున్నామని ప్రత్యేక వరద సహయ అధికారి కమిషనర్ చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు. ఇంటింటికీ వెళ్లి ఆహారం, తాగునీరు అందించారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో యుద్ధ ప్రాతిపదికన పునరుద్ధరణ పనులు చేపట్టుతున్నట్లు తెలిపారు.

ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు ఎంపికైన ఉపాధ్యాయులు

25

విశాలాంధ్ర-రాపూరు: జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా, నెల్లూరు జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు కు ఎంపికైన రాపూరు మం డలం లోని గోనుపల్లి జిల్లా పరిషత్ ఉన్న త పాఠశాలలో సోషల్ ఉపాధ్యాయులు కె. పరంధామయ్య, రేగ డపల్లి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల సెగ్రే ఉపాద్యాయులు చల్లా మల్లికార్జున రెడ్డి లకు హృదయ పూర్వక అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కండే లక్ష్మి చైర్మన్, పసుపులేటి రమ్య వైస్ చైర్మన్, ఉపాధ్యాయులు, విద్యార్థులు మరియు పాఠశాల తల్లిదండ్రుల కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

పాఠశాలలను తనిఖీ చేసిన ఎంఈవో

విశాలాంధ్ర -కావలి: బండి గోవిందయ్య కావలి వైకుంఠపురం నందు గల మున్సిపల్ ప్రాథమిక పాఠశాల ను సందర్శించి ఉపాధ్యాయుల యొక్క బోధన పద్ధతులను అదేవిధంగా పిల్లల యొక్క సామర్థ్యాలను వారి యొక్క వర్కు బుక్స్ ను పరిశీలించారు. మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయుల లెసన్ ప్లాన్ డైరీలను పరిశీలించారు. పిదప మధ్యాహ్న భోజన వంటశాలను దర్శించి అక్కడ యొక్క పరిస్థితులను గమనించి ఈరోజు చేస్తున్నటువంటి వంటను పరిశీలించారు.

జొన్నవాడ కామాక్షితాయి దేవస్థానం నందు

హుండీలు లెక్కింపు

విశాలాంధ్ర-బుచ్చిరెడ్డిపాలెం: శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా బుచ్చిరెడ్డిపాలెం మండలం జొన్నవాడ గ్రామంలోని ప్రముఖ పుణ్య క్షేత్రమైన శ్రీ కామాక్షితాయి దేవస్థానము నందు బుధవారం హుండీలు లెక్కింపు కార్యక్రమం దేవదాయ ధర్మదాయ శాఖ అధికారులు, దేవస్థాన కార్యనిర్వహణాధికారి సమక్షంలో హుండీలు తెరిచి భక్తులు శ్రీవార్లకు సమర్పించిన కానుకలను లెక్కించారు. తేదీ తేదీ 15.06.2024 నుండి తేదీ 04.09.2024 వరకు అనగా 82 రోజులకు గాను శ్రీ వార్ల ప్రధాన ఆలయ హుండీలు ద్వారా ఆదాయం రూ. 46,17,092/- అన్నదానం హుండీలకు రూ. 1,92,152/- భక్తులు శ్రీవార్ల హుండీ ద్వారా సమర్పించారు. బంగారు వస్తువులు 164 గ్రాములు, వెండి వస్తువులు 249 గ్రాములు, యూఎస్ఏ డాలర్లు 260, ఇంగ్లాండ్ పౌండ్స్ 30, మలేషియా రింగ్ ఇట్ 1 సమర్పించారు. ఈ కార్యక్రమములో జిల్లా దేవాదాయ శాఖ అధికారి జంజనం శ్రీనివాస్ రావు, ఎం సుధీర్, ఇన్స్పెక్టర్ దేవదాయ శాఖ, నెల్లూరు వారు, దేవస్థాన చైర్మన్ మావులూరు శ్రీనివాసులు రెడ్డి, దేవస్థాన సహాయ కమీషనర్ మరియు కార్యనిర్వహణాధికారి ఆర్వభూమి వెంకట శ్రీనివాసులు రెడ్డి, పాలక మండలి సభ్యులు ఇన్నమూరి త్రిసున్న లక్ష్మి , పి శ్రీనివాసులు, కార్య నిర్వహణ అధికారి, నవాబుపేట గ్రూప్ దేవస్థానములు, స్థానిక ఏపీజీ బ్యాంక్ అధికారులు, ఆలయ సిబ్బంది మరియు విద్యాసాగర్ కృష్ణ అధ్వర్యంలో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రిటైర్డ్ ఉద్యోగులు, రెవిన్యూ అధికారులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

ఏఎస్ఐలకు ఎస్ఐలుగా పదోన్నతి- సన్మానం

విశాలాంధ్ర -కావలి: కావలి పట్టణంలో ఏఎస్సైలుగా విధులు నిర్వహిస్తున్నటువంటి జానకి రామ్ రెడ్డి మనోహర్ రెడ్డిలకు ఎస్సైలుగా పదోన్నతి వచ్చింది . దానితో బుధవారం బెస్ట్ వాకర్స్ సభ్యులు వారి ఇరువురిని స్థానిక సాయి బాబా మందిరంలో సన్మానించారు వారి ఇరువురు మరిన్ని ఉన్నత పదవులు పొందాలని కోరుకున్నారు. కార్యక్రమంలో బెస్ట్ వాకర్స్ అధ్యక్షులు టీవీ శేషయ్య, వైస్ ప్రెసిడెంట్ రమేష్ , హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాసులు, ఎలక్ట్రికల్ బోర్డ్ కొండపల్లి శ్రీనివాసులు, శీను , ఎమ్మార్పీఎస్ మంద వెంకటేశ్వర్లు ఆర్టీసీ గౌస్ భాషా, బుజ్జి, హరి, కృష్ణారావు, రామ్మూర్తి కృష్ణ , సచ్చిదానంద వెంకయ్య పై కార్యక్రమంలో పాల్గొన్నారు.